# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**

**తేదీ:** 28.01.2026

రాజధానిలో మొదలుకానున్న **"ది న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(NIACL)"** కార్యకలాపాలు**..**పూర్తైన ఒప్పందం

ప్రజారాజధాని అమరావతిలోని ఉద్దండరాయునిపాలెం, వెలగపూడి గ్రామాల పరిధిలో మన దేశంలో అతిపెద్ద జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ అయిన NIACL..తమ ప్రాంతీయ కార్యాలయాన్ని నిర్మించనుంది. ఈ కార్యాలయ స్థాపన ద్వారా NIACL..అమరావతిలో సుమారు రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టడమే కాక..అమరావతిలో టెక్నికల్, ఫైనాన్స్, మార్కెటింగ్, అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో 200 నుంచి 225 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. అలాగే ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త ఇన్సూరెన్స్ ఉత్పత్తులు అభివృద్ధి చేయడానికి ఏఐ స్పెషలిస్ట్ అధికారులను కూడా ఈ కార్యాలయంలో నియమించనున్నట్లు NIACL వర్గాలు పేర్కొన్నాయి.

గ్రామీణ, పట్టణ, కార్పొరేట్ రంగాలతో పాటు సాధారణ ప్రజలకు అవసరమైన అన్ని రకాల నాన్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను అమరావతిలోని ప్రాంతీయ కార్యాలయం ద్వారా అందిస్తామని NIACL వర్గాలు వెల్లడించాయి. రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజలకు ఇన్సూరెన్స్ సేవలు అందించి వారి ఆర్థిక భద్రతను మరింత బలోపేతం చేయడం ఈ ప్రయత్నం ఉద్దేశ్యం. ఈ మేరకు అమరావతిలో ప్రాంతీయ కార్యాలయ స్థాపనకై ఏపీ సిఆర్డిఏతో NIACL ప్రతినిధులు 2026 జనవరి 28న అధికారికంగా ఒప్పందం చేసుకున్నారు. సిఆర్డిఏ తరఫున ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి. డేవిడ్ రాజు, NIACL తరఫున చీఫ్ రీజినల్ మేనేజర్ వి. రాజాకు ఈ మేరకు ఒప్పంద పత్రాలు అందజేశారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ సి.హెచ్. రాంబాబు ఈ ప్రక్రియను నిర్వహించారు. NIACL తరఫున జి. అప్పల రాజు, అజీజ్ షేక్, వి. బసివి రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ**

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),

**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 522237

**Press Release**
Date: 28.01.2026

As part of the ongoing development of Amaravati as the State Capital, **The New India Assurance Co. Ltd., India's largest General Insurance** Company, has proposed to establish its Regional Office at Amaravati.

The Company has proposed an investment of approximately ₹100 crore, which is expected to generate employment opportunities for around 200–225 professionals in technical, finance, marketing, and administrative domains. The Regional Office will also include AI Specialist Officers to support the development of innovative insurance products in line with emerging market requirements.

The Regional Office aims to provide comprehensive general insurance services across rural, social, urban, corporate, and mass non-life insurance segments. The initiative is intended to enhance insurance penetration among farmers, Self-Help Groups (SHGs), small businesses, and the general public, thereby strengthening financial inclusion and economic resilience.

In this regard, the sale agreement with APCRDA was formally registered on 28 January 2026 between Mr. V. David Raju, Joint Director (Estates), APCRDA, and Mr. V. Raja, Chief Regional Manager, The New India Assurance Co. Ltd., by Mr. Ch. Rambabu, Sub-Registrar. The registration was witnessed by Mr. G. Appala Raju, Mr. Azeez Shaik, and Mr. V. Basivi Reddy on behalf of The New India Assurance Co. Ltd. This development reflects the growing confidence of leading institutions in the Amaravati FinTech Zone and its potential to emerge as a key development hub for the State Capital.

**Commissioner's Office,**
**APCRDA**

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

## అమరావతికి
# న్యూ ఇండియా అస్యూరెన్స్

- రూ.100 కోట్లతో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు ఓకే
- 225 మందికి ఉద్యోగాలు
- సీఆర్డీఏతో కుదిరిన ఒప్పందం
- రాజధానికి దిగ్గజ బీమాసంస్థ

7



29/01/2026 | Andhra Pradesh | Page : 1
Source : https://epaper.prabhanews.com